www.nagaranijam.com

PRGI/RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

# జిల్లా అనుబంధం

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

Volume : 13 | Issue : 346 | Rangareddy | Editor : Yela Purushotham | 5 Thursday,March,2026 | Pages : 4+ | Price : 3/-

## సురంగల్లో ఉన్న ఆర్టీసీ బస్ సర్వీస్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన 14వ వార్డ్ కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్





మొయినాబాద్, 04(నగర నిజం): మొయినాబాద్ మున్సిపాలిటీలోని సురంగల్ గ్రామానికి గతంలో ఉన్నట్లు ఆర్టీసీ బస్ సర్వీసులు పునర్ ప్రారంభించాలని, సురంగల్ మొయినాబాద్ మున్సిపాలిటీ 14 అవార్డు కౌన్సిలర్ శ్రీధర్ బస్ సర్వీస్ సమస్యను చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య వద్దకు పరిష్కరించాలని కోరడం జరిగింది, వెంటనే చేవెళ్ల ఎమ్మెల్యే కాల యాదయ్య సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆర్డర్ వేశారు.14వ వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ గడ్డం అంజిరెడ్డి లావణ్య, మాజీ వార్డ్ మెంబర్లు కర్రల భాస్కర్, ఎలుగని అశోక్ గౌడ్, మేకల శివ, ఎలుగని ఓం ప్రకాష్ గౌడ్, ఎల్గని చిరంజీవి తదితరులు ఎమ్మెల్యే కాల యాదయ్యను కలిసి కరోనా తర్వాత సురంగల్ కు ఉన్నటువంటి ఆర్టీసీ బస్ సర్వీసులు పూర్తిగా సమయపాలన లేకుండా ఉండడంతో గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు ప్రయాణానికి రైతులకు కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు పుట్టకుడి కోసం నగరానికి ఉదయాన్నే కూలీ పనికి వెళ్లేటువంటి కార్మికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులను గతంలో ఉన్నట్టు ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదాయం కు 14వ వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ సమస్యను వివరించారు. ఎమ్మెల్యే వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించాలని ఆర్డర్ చేశారు. ఆర్టీసీ బస్సు సర్వీసులను తక్షణమే షెడ్యూల్ ప్రిపేర్ చేసి ప్రజల రవాణా సౌకర్యాలకు భంగం కలగకూడదని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని తెలియజేశారు. ఆర్టిసి బస్ సర్వీస్ సమస్యలను పరిష్కరిస్తామని మైదిపట్నం డిపో మేనేజర్ బి వి కే మూర్తి తెలియజేశారు,మెహిదీపట్నం డిపో మేనేజర్ బి వి కే మూర్తి ని కలిసిన 14వ వార్డ్ కౌన్సిలర్ కరుణ శ్రీధర్, గ్రామంలో నుండి ప్రజలకు ప్రయాణ సౌకర్యాలకు సానుకూలంగా ఉండే విధంగా సమయపాలనకు బస్సులు నడపాలని సమస్యను వివరించడంతో మెహదీపట్నం డిపో మేనేజర్ వి వి కే మూర్తి మాట్లాడుతూ, ఇంటర్మీడియట్ విద్యార్థుల పరీక్షలు, ఎస్ ఎస్ సి పరీక్షలకు ప్రత్యేక బస్సులు కేటాయించడం జరిగిందని, ఈ పరీక్షలు అయిపోయిన వెంటనే నూతన బస్సులను ఏర్పాటు చేసి సురంగల్ కు ఉన్న ఆర్టీసీ బస్సు సర్వీస్ సమస్యలను లోపాలను తొలగిస్తామని హామీ ఇచ్చారు. సురంగల్ క్వాటర్స్ విద్యుత్ సమస్య పరిష్కారం సురంగల్ 14వ వార్డులో ఉన్నటువంటి క్వాటర్స్ లో నివాసం ఉంటున్న ప్రజలకు విద్యుత్ సమస్యల తో సతమతం ఉండడంతో నూతనంగా 100 కెవి ట్రాన్స్ఫారం ఏర్పాటు చేస్తే గాని వారి విద్యుత్ సమస్యలు తీరవని ఎమ్మెల్యేకి వివరించడంతో వెంటనే స్పందించి సంబంధిత డీఈకి ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆర్డర్ జారీ చేశారు తెలియజేశారు.

## గ్రామాలలో అంబరాని అంటిన హోలీ సంబరాలు



మొయినాబాద్, 04 మార్చ్ (నగర నిజం): గ్రామాలలో రెండు రోజులపాటు హోలీ పండుగను చిన్నాలు పెద్దలు ఆనందంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని మూర్తుజగుడ మున్సిపల్ కౌన్సిలర్ విక్రమ్ రెడ్డి మాజీ సర్పంచ్ పాలమాకుల కృష్ణ యాదవ్ నాయకులు యువకులు కలిసి చిన్నలు పెద్దలతో వివిధ రంగులు చల్లుకొని ఆనందాన్ని పంచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హోలీ పండుగ ప్రతి సంవత్సరం ప్రజలకు ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు హోలీ ఆడడం వలన ఆనందంతో పాటు ఎంతో ఉత్సవ నింపుతుందని పేర్కొన్నారు హోలీ సంబరాలు గ్రామ గ్రామాన జరుపుకోవడం దేశవ్యాప్తంగా హోలీ సంబరాలు సంబరాలు అంటడం సాంప్రదాయ పనికి ప్రతి ఒక్క అని పేర్కొన్నారు ముఖ్యంగా హిందువులకు హోలీతోపాటు దసరా దీపావళి సంక్రాంతి ఉగాది ఎంతో ముఖ్యమైన పండుగలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## గోపిరాజుపల్లిలో 10 లక్షల రూపాయల సిసి రోడ్డు ప్రారంభం

**ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు**



వలిగొండ మార్చి 4( నగరనిజం ) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని గోపిరాజుపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్డును ఘనంగా ప్రారంభించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఈ గ్రామంలో సర్పంచ్ సలిగంజి పృధ్వి కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఉప సర్పంచ్ లింగస్వామి, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు హాజరయ్యారు.ఈ సిసి రోడ్డు నిర్మాణం కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం, ఆయన సహకారంతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమంగా గ్రామ ప్రజలు అభినందించారు.సర్పంచ్ సలిగంజి పృధ్వి మాట్లాడుతూ:"గ్రామ అభివృద్ధే మా ప్రధాన లక్ష్యం. ఎమ్మెల్యే గారి సహకారంతో గోపిరాజుపల్లిలో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నాం. ప్రతి వీధి అభివృద్ధి చెందే వరకు మా కృషి కొనసాగుతుంది."ఉప సర్పంచ్ లింగస్వామి మాట్లాడుతూ:"ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి మార్గదర్శకత్వంలో గ్రామానికి మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తాం. గ్రామ ప్రజల ఆశీర్వాదంతో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతాం."గ్రామ ప్రజలు ఈ సిసి రోడ్డు నిర్మాణంపై సంతోషం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే మరియు గ్రామ పంచాయతీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన దినేష్ కుమార్

**అభినందించిన శుభాకాంక్షలు తెలిపిన ప్రాముఖ రచయిత డా: కిరణ్ కుమార్**



వనపర్తి జిల్లా నగర నిజం మార్చి 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు)పానగల్ మండలం మల్లాయపల్లి గ్రామానికి చెందిన గోకారం దినేష్ కుమార్ మలేషియాలో జరిగిన అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ టెస్ట్ సిరీస్ లో బంగారు పతకం సాధించినట్లు కళాశాల యజమాన్యం తెలిపింది. అనంతరం అదే గ్రామానికి చెందిన చింతకుంట కు చెందిన ప్రాముఖ రచయిత డా కిరణ్ కుమార్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన , నేపథ్యంలో హైదరాబాదులోని షామీర్ పేట హాజీ గౌస్ పీరాన్ మెమోరియల్ కాలేజీలో బిపిడి మొదటి సంవత్సరం చదువుతున్న గోకారం దినేష్ కుమార్ ఈనెల 1 నుండి 4 వరకు మలేషియాలో జరుగుతున్న అంతర్జాతీయ బాల్ బాడ్మింటన్ క్రీడా పోటీలకు భారత్ తరపున పాల్గొని బంగారు పతకం సాధించినట్లు చెప్పారు.నగరంలోని కూకట్ పల్లి హనుమాన్ నగర్ లో నివాసం ఉంటున్న దినేష్ కుమార్ ను తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు ఎంపిక చేసి మలేషియాకు పంపించారని, మలేషియాలోని కౌలాలంపూర్ లో జరిగిన అంతర్జాతీయ టెస్ట్ సిరీస్ లో తన ప్రతిభను చాటి భారత్ కు బంగారు పతకాన్ని సాధించడం దేశానికి ఎంతో గర్వకారణం అని అన్నారు.అత్యంత నిరుపేద కుటుంబంలో గోకారం శివయ్యకు జన్మించిన దినేష్ కుమార్ చదువుతోపాటు ఆటల పట్ల ఆసక్తితో అంచలంచలుగా ఎదుగుతూ దేశం తరఫున ప్రాతినిధ్యం వహించడమే కాకుండా దేశం తరఫున బంగారు పతకం సాధించడం పట్ల గ్రామస్తులు, స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా శిశు వికాస కేంద్రంలో నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ

మొయినాబాద్, 04 మార్చ్ (నగర నిజం):ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు స్వయం ఉపాధి కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం జిల్లా మేనేజర్ శైలకుమారి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరులో ఉన్న దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం(మహిళా ప్రాంగణం)లో నెల రోజుల పాటు డీడీయూ–జీకేవై రిటైల్ సేల్స్ అసిస్టెంట్ కోర్సులో ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. 10వ తరగతి పాసై, 18 సంవత్సరాలు నిమడిన యువతులు, మహిళలు ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. శిక్షణ కాలంలో ఉచిత భోజన, వసతి సౌకర్యం ఉంటుందన్నారు. శిక్షణ పూర్తైనవారికి తప్పనిసరిగా ఉద్యోగ అవకాశం కల్పిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 7660022523, 7660022524 సెల్ నెంబర్లను సంప్రదించవచ్చన్నారు.

## బండ్లగూడ కార్యాలయంలో ఘనంగా జి.ఎస్.ఐ 176వ వ్యవస్థాపక దినోత్సవం






బండ్లగూడ–నాగోల్, 4 మార్చి (నగర నిజం) : భారత ప్రభుత్వం గనుల మంత్రిత్వ శాఖ అనుబంధ సంస్థ అయిన భారతీయ భూవైజ్ఞానిక సర్వే సంస్థ 176వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బండ్లగూడ–నాగోల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. 1851లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రపంచంలోనే రెండవ అతి పురాతన భూవైజ్ఞానిక సర్వే సంస్థగా గుర్తింపు పొందింది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డైరెక్టర్ జనరల్ ఎం. శ్రీధర్ హాజరయ్యారు. దక్షిణ ప్రాంత అదనపు డైరెక్టర్ జనరల్ వి.వి. మొగల్ నేతృత్వంలో సీనియర్ పదవీ విరమణ అధికారులు, ఉప డైరెక్టర్ జనరల్స్, డైరెక్టర్లు, సిబ్బంది సమక్షంలో దీపప్రజ్వలనతో వేడుకలు ప్రారంభమయ్యాయి. కార్యక్రమానికి అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్, నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ సంస్థల ప్రతినిధులు అతిథులుగా హాజరయ్యారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఉప డైరెక్టర్ జనరల్ ఎస్.ఎన్. మహాపాత్రో స్వాగత ప్రసంగం చేస్తూ, 176 సంవత్సరాల ప్రయాణం సంస్థ భూవైజ్ఞానిక వారసత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధికి అవసరమైన కీలక ఖనిజాల అన్వేషణలో సంస్థ చేస్తున్న కృషిని వివరించారు. దేశ అవసరాలకు అనుగుణంగా వ్యూహాత్మక ఖనిజాల గుర్తింపులో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు.అదనపు డైరెక్టర్ జనరల్ వి.వి. మొగల్ మాట్లాడుతూ, స్థాపన కాలం నుంచీ దేశ నిర్మాణంలో సంస్థ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. ఇటీవలి భూవైజ్ఞానిక అధ్యయనాలు, ఖనిజ పరిశోధనల్లో సాధించిన పురోగతిని వివరించారు. ప్రపంచ భౌగోళిక రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో వ్యూహాత్మక ఖనిజ వనరుల అన్వేషణను మరింత వేగవంతం చేయాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.ముఖ్య అతిథి ఎం. శ్రీధర్ ప్రసంగిస్తూ, 1851లో రైల్వే అవసరాల కోసం బొగ్గు వనరుల అన్వేషణతో ప్రారంభమైన సంస్థ ప్రయాణం నేటి ఆధునిక భూవైజ్ఞానిక సాంకేతిక పరిశోధనల దిశగా విస్తరించిందని గుర్తుచేశారు. ఖనిజ అన్వేషణతో పాటు ప్రజా ప్రయోజన భూవిజ్ఞాన శాస్త్రాలపై దృష్టి సారించాల్సిన అవసరాన్ని సూచించారు.ప్రసంగాల అనంతరం దేశ అభివృద్ధికి సేవలందించిన మాజీ డైరెక్టర్ జనరల్ ఎం. శ్రీధర్ సహా పదవీ విరమణ చేసిన పలువురు అధికారులను సత్కరించారు.వేడుకల్లో భాగంగా డాక్టర్ విలియం కింగ్ భూవైజ్ఞానిక మ్యూజియంలో పాఠశాల విద్యార్థుల కోసం ఖనిజాలు, శిలలు, బొగ్గు, శిలాజాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. భూవిజ్ఞానంపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ ప్రదర్శన నిర్వహించారు.ఉప డైరెక్టర్ జనరల్ దీపక్ హజ్రా ధన్యవాదాలు తెలిపారు. 176 సంవత్సరాల సేవలకు గుర్తుగా 176 త్రివర్ణ గుబ్బలను విడుదల చేసి జాతీయ గీతంతో కార్యక్రమం ముగించారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్సాహంగా హోలీ సంబరాలు





ద

సికింద్రాబాద్, 04, మార్చి (నగర నిజం) : సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట డివిజన్ తుకారం గేట్ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చెడుపై మంచి గెలిచిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ రంగుల పండుగను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.కార్యక్రమం ప్రారంభంలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు పరస్పరం రంగులు చల్లుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. డప్పుల నాదం, పాటలతో ప్రాంతం అంతా పండుగ వాతావరణం నెలకొంది. చిన్నారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాల్లో భాగమయ్యారు.సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని నాయకులు పేర్కొన్నారు. భిన్న మతాలు, వర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు జరుపుకోవడం సమాజానికి మంచి సందేశమని తెలిపారు.ఈ వేడుకల్లో నక్క మధు, శ్రీనివాస్ గౌడ్, విజయ్ కుమారి, అమర్ బన్సోడే, వసంత, మహమ్మద్, రామస్వామి, తల్వార్, మహేందర్, మహేందర్,శంకర్, ప్రదీప్, బాబు, భాగ్య, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

# నార్త్ లాలగూడ ఇందిరానగర్ కాలనీలో కాముని దహన కార్యక్రమం ఘనంగా నిర్వహణ




సికింద్రాబాద్, 04, మార్చి (నగర నిజం) :నార్త్ లాలగూడ ఇందిరానగర్ కాలనీలో హోలీ పండుగ సందర్భంగా కాముని దహన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొమ్మాటి నాగమణి శివకుమార్ పాల్గొన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా హోలీ పండుగను జరుపుకోవడం భారతీయ సంస్కృతిలో ఆనవాయితీగా కొనసాగుతోందని దొమ్మాటి నాగమణి శివకుమార్ పేర్కొన్నారు. పెద్దలు పాండు కుటుంబ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కాముని దహనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పూర్వం సాంప్రదాయ పద్ధతుల్లో నిమ్మ, పసుపు, కుంకుమ, బిళ్వ వంటి సహజ పదార్థాలతో రంగులు తయారు చేసి హోలీ ఆడేవారని గుర్తు చేశారు. సహజ రంగుల వినియోగం ఆరోగ్యానికి మేలు చేస్తుందని, సంప్రదాయాలను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు.ఈ కార్యక్రమంలో పాండు, లలిత, నవీన్, సాయిబాబా, దొమ్మాటి కనకేశ్వర్ రావు, దొమ్మాటి వెంకటేశ్వరరావు, ఊట్ల శ్రీనివాస్, యశోద, బోనగిరి రాములు, కరణం మోహన్ కృష్ణ, తోట బలరాం, ఎర్రోళ్ల సుజాత, రాజశేఖర్, శంభు, జగదాంబ, శ్రీలత, కళ్యాణి, హేమలత, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.




# జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా

## ఎల్.బి.నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన



ఎల్బీనగర్, 4, మార్చి ,(నగర నిజం) : 1930 ఫిబ్రవరి 28న ప్రముఖ భారతీయ శాస్త్రవేత్త, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్ ప్రభావాన్ని ఆవిష్కరించిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ దేశవ్యాప్తంగా జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాల ఎల్బీనగర్ శాఖలో విజ్ఞాన ప్రదర్శన ఉత్సాహభరితంగా నిర్వహించారు.పాఠశాల విద్యార్థులు స్వయంగా రూపొందించిన వివిధ విజ్ఞాన శాస్త్ర నమూనాలను ప్రదర్శనలో ఆవిష్కరించారు. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, జీవ శాస్త్రం, పర్యావరణ అంశాలపై రూపొందించిన నమూనాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఆలోచనా శక్తి, సృజనాత్మకత స్పష్టంగా ప్రతిబింబించాయి.ముఖ్య అతిథిగా విచ్చేసిన రిమ్స్ ఆదిలాబాద్ సహాయ ఆచార్యుడు డాక్టర్ బి. కరుణాకర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. భారతదేశానికి ప్రతిభావంతులైన శాస్త్రవేత్తలు అత్యంత అవసరమని, విజ్ఞానం దేశ అభివృద్ధికి బలమైన పునాది అని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పరిశోధనాత్మక దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమ మాట్లాడుతూ... విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో దిల్ సుఖ్ నగర్ జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి, ప్రాంతీయ ఇంచార్జి రవీందర్ రెడ్డి, విద్యా జోనల్ సమన్వయకర్త పుల్లారావు, కో ఐపీఎల్ ఇంచార్జి యం .నాగరాజు, డీన్స్ వెంకట్,అంజయ్య, ఇతర కార్యక్రమ ఇంచార్జులు, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. విజేతలకు, వారికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమం ఉత్సాహ వాతావరణంలో ముగిసింది.



# సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం విద్యార్థుల “ప్రేమాక్షరి” మంచి ప్రయత్నం

**-జర్నలిజం విద్యార్థుల పుస్తక రచన ప్రయత్నానికి ప్రశంస**

**-సాహిత్యంపై విలువైన సూచనలు**

**-రచనలను ప్రోత్సహిస్తున్న వర్సిటీకి అభినందనలు**

**-ప్రముఖ సినీ పాటలు, కథా రచయిత సుద్దాల అశోక్ తేజ.**



కూకట్పల్లి మార్చి 04,(నగర నిజం ప్రతినిధి) :సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం జర్నలిజం విద్యార్థులు ప్రేమపై తమ మనసులోని భావాలను, సృష్టిలోని ప్రేమను, బంధాల్లోని ప్రేమామృతాన్ని, ప్రకృతి పరవశాన్ని, ప్రేమ పర్యవసానాన్ని కవితాత్మకంగా తెలియజేస్తూ ప్రేమాక్షరి పేరుతో త్వరలో అద్భుత పుస్తకం ఆవిష్కరించబోతున్నారు. ఈ క్రమంలోనే ప్రముఖ సినీ పాటలు, కథా రచయిత సుద్దాల అశోక్ తేజను బుధవారం రోజు ఆయన కార్యాలయంలో కలిశారు.ఈ నేపథ్యంలో పుస్తకానికి బీజం పడిన కారణాలను వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా రాసిన సాహితీ ప్రేమను ఆయనతో పంచుకున్నారు.విద్యార్థులు రాసిన కవితలను, సాహిత్యాన్ని పరిశీలించారు. విలువైన సూచనలను తెలియజేశారు. తొలిసారిగా రచనలను ప్రారంభించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తొలి ప్రయత్నంలో అద్భుతంగా రాయడం సంతోషమని చెబుతూనే వారికి కొన్ని సూచనలను, పాటించాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యాబోధనతో పాటు సాహితీ ప్రేమికులుగా విద్యార్థులను ప్రోత్సహించడం తెలుగు విశ్వవిద్యాలయం గొప్పదనమని పేర్కొన్నారు.తెలుగు యూనివర్సిటీ వీసీ ఆచార్య వెలుదండ నిత్యానందరావును, రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావును, జర్నలిజం విభాగాధిపతి ఆచార్య బిహెచ్. పద్మప్రియలకు అభినందనలు తెలిపారు. 7వ తరగతి చదువుతున్న సమయంలో తాను రాసిన ఓ పాటను ఉపాధ్యాయులు గుర్తించి, ప్రోత్సహించడం వల్లే తాను నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతుల మీదుగా అవార్డు అందుకునే స్థాయికి ఎదిగానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పుస్తకానికి ముందు మాట రాసిస్తానని పేర్కొనడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.సుద్దాల అశోక్ తేజను కలిసిన వారిలో విశ్వవిద్యాలయం విద్యార్థులు, ప్రేమాక్షరి రూపకర్త, రచయితలు కొండూరి కోటిబాబు, అంజిబాబు నాగుల, ఎస్.దాసు, సిరిపురం సునేహా తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి విద్యార్థులు వంద శాతం పాస్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

**ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఇబ్బందుల్లో ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 4(ప్రతినిధి ఎర్రమన్ను బాలరాజు ) జిల్లా లో బుధవారం నాడు జిల్లా కలెక్టర్ పెద్దమందడి మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గర్ల్స్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహణ, బోధన విధానం, విద్యార్థినుల విద్యా ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఆరా తీశారు. స్లో లెర్నర్స్‌గా గుర్తించిన విద్యార్థినుల వివరాలు తెలుసుకుని, వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధన అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థినుల మార్కుల జాబితాను పరిశీలించారు.అనంతరం వంటశాలను తనిఖీ చేసి, స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనాన్ని తనిఖీ చేసి, ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయాన్ని తెలుసుకున్నారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేసి, వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకోవాలని తహసీల్దార్ కు సూచించారు. 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి రాబోయే పరీక్షలకు సమర్థంగా సిద్ధం కావాలని సూచించారు. కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. అనంతరం పెద్దమందడి మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్, టాయిలెట్స్ సమస్యపై విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా పరిష్కరిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన పెద్దమందడి మండల కేంద్రంలో, వెల్టూరు గ్రామంలో పలువురు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇంటి నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాల కోసం వారికి అవుతున్న ఖర్చు గురించి ఆరా తీశారు. ఇంటి నిర్మాణం కోసం ఎక్కడ అప్పు తీసుకోవద్దని లబ్ధిదారులకు సూచించారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న లబ్ధిదారులను గుర్తించి వారికి మహిళా సంఘాల ద్వారా రుణాలను ఇప్పించే సౌకర్యాన్ని ఏర్పాటు చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు. అదేవిధంగా మండల పరిధిలో ఇంకా గ్రౌండింగ్ కు నోచుకోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వెంటనే గ్రౌండింగ్ ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. త్వరలోనే పెండింగ్ బిల్లులు కూడా లబ్ధిదారుల ఖాతాల్లో పడతాయని కలెక్టర్ తెలిపారు. పెద్దమందడి మండల కేంద్రంలో రూ. 5 లక్షల వ్యయం తో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో ఏమైనా సందేహాలు ఉంటే నమూనా ఇందిరమ్మ ఇంటిని సందర్శించి, ఇంజనీర్లని అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. హౌసింగ్ డిఈ విఠోభా, తహసీల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో పరిణత, పాఠశాల సిబ్బంది ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.ం



# జాతీయ మాధ్యమిక ప్రతిభ ఉపకార వేతన పరీక్షలో విద్యార్థి ప్రతిభ



జనగాం జిల్లా,దేవరుప్పుల, 04, మార్చి (నగర నిజం) : జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని పెద్దమడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి పానుగంటి స్వాతిక్ జాతీయ స్థాయిలో నిర్వహించిన జాతీయ మాధ్యమిక ప్రతిభ ఉపకార వేతన పరీక్ష--2025 ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచాడు. 180 మార్కులకు నిర్వహించిన ఈ విశ్లేషణాత్మక పరీక్షలో స్వాతిక్ అత్యుత్తమ మార్కులు సాధించి ఉపకార వేతనానికి ఎంపికయ్యాడు.ఈ పథకం ద్వారా ఎంపికైన విద్యార్థికి తొమ్మిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రతి ఏడాది 12,000 రూపాయలు చొప్పున మొత్తం 48,000 రూపాయలను కేంద్ర ప్రభుత్వం ఉపకార వేతనంగా అందించనుంది. ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సాహం కల్పించడమే ఈ పథకం లక్ష్యం. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఉపాధ్యాయులు రవికాంత్, శివప్రసాద్, శ్రీనివాసులు, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు, పాండ్య శ్రీనివాస్, జ్యోతి స్వాతిక్‌ను అభినందించారు. గ్రామానికి పేరు తీసుకువచ్చినందుకు సర్పంచ్ పానుగంటి గిరి, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని ప్రత్యేకంగా సన్మానించారు.గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన స్వాతిక్ విజయంతో పాఠశాల విద్యార్థుల్లో ఉత్సాహం పెరిగిందని ఉపాధ్యాయులు తెలిపారు.

# కుంటలో పడి యువకుడు మృతి





మృతుడు మోహన్ ఫైల్ ఫోటో

మేడ్చల్ మార్చ్ 4( నగర నిజం) కుంటలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన ఎల్లంపేట్ పురపాలక సంఘం పరిధిలోని నూతన్ కల్ గ్రామంలో బుధవారం రోజు సాయంత్రం సమయంలో చోటుచేసుకుంది. వివరాలు గ్రామానికి చెందిన కనగళ్ల స్వామి కుమారుడు మోహన్ (19) మధ్యాహ్న సమయంలో తన తోటి మిత్రునితో కలిసి గ్రామ పరిధిలోని ఓ కుంటలో స్నానం చేసేందుకు వెళ్లి స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కుంటలో మునిగిపోయినట్లుగా తోటి స్నేహితుడు తెలిపాడు.సమాచారం అందుకున్న గ్రామస్తులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని కుంటలో మోహన్ కోసం గాలించి బయటకు తీశారు అప్పటికే తను చనిపోయినట్లు గుర్తించి యువకుడి మృతదేహాన్ని తన నివాసానికి తరలించగా స్థానికులు మేడ్చల్ పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మేడ్చల్ ఎస్సై అనిత మృతుని నివాసానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి. యువకుడి తల్లిదండ్రులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# హైదరాబాద్‌కు క్యూ కట్టిన అతిరథ మహారథులు

**ప్రముఖ నేతలకు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్**

**హైదరాబాద్ చేరుకున్న పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి, రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ**

**విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికిన పీసీసీ నేతలు**

**శంషాబాద్ ఎయిర్ పోర్ట్ జీఎంఆర్ ఎరేనా వద్ద భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన నరేందర్**





దరాజేంద్రనగర్, మార్చి 4(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుమారుడి వివాహ వేడుక నేపథ్యంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు ఒక్కొక్కరుగా హైదరాబాద్ కు క్యూ కట్టారు. గురువారం నాడు శంషాబాద్ విమానాశ్రయం సమీపం లోని జీఎంఆర్ ఎరేనా వేదికగా జరగనున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కుమారుడు సూర్య మల్లు వివాహ వేడుక కోసం రాజకీయ ప్రముఖులంతా బుధవారం నాడే హైదరాబాద్ కు చేరుకుంటున్నారు. దీంతో నగరానికి క్యూ కట్టిన కాంగ్రెస్ ప్రముఖులకు శంషాబాద్ విమానాశ్రయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం,రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ సీనియర్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల కుమారుడు భట్టి సూర్య మల్లు వివాహ వేడుక కోసం శంషాబాద్ విమానాశ్రయం సమీపం లోని జీఎంఆర్ ఎరేనా సిద్ధమయ్యింది. ఈ వివాహ వేడుకకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్, మంత్రులు సహా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు, సెలబ్రిటీలు హాజరు కాబోతున్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయం జీఎంఆర్ ఎరేనా వద్ద విస్తృత ఏర్పాట్లు చేశారు. మల్లు భట్టి విక్రమార్క ఇంట్లో జరిగే వివాహ వేడుకకు హాజరుకావడానికి దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన రాజకీయ ప్రముఖులు ఒకరోజు ముందే బుధవారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు. పాండిచ్చేరి మాజీ సీఎం నారాయణస్వామి, కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మాజీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ తదితర రాజకీయ ప్రముఖులు బుధవారం నాడు హైదరాబాద్ చేరుకున్నారు. వీరికి శంషాబాద్ విమానాశ్రయంలో ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి గారి ప్రీతం, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు జెల్లపల్లి నరేందర్,పీసీసీ నేత సానేమ్ శ్రీనివాస్ గౌడ్ తదితర నేతలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వీరంతా హైదరాబాదు లోని వివిధ హోటళ్లకు తరలి వెళ్లారు.గురువారం ఉదయం జీఎంఆర్ ఏరెనా వేదికగా జరగనున్న మల్లు భట్టి విక్రమార్క నందిని దంపతుల కుమారుడి వివాహ వేడుకకు వీరంతా హాజరు కానున్నారు.





# తొండుపల్లిలో హోలీ ఆడిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

**శంషాబాద్ సర్కిల్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్**



రాజేంద్రనగర్, మార్చి 4 (నగరనిజం ప్రతినిధి):గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని తొండుపల్లిలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ హోలీ సంబరాల్లో మునిగితేలారు. బుధవారం నాడు గ్రామస్తులతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న కొండా పరమేష్ గౌడ్.... హోలీ వేడుకల్లో ఎంజాయ్ చేశారు. బుధవారం నాడు హోలీ సంబరాలను పురస్కరించుకొని శంషాబాద్ సర్కిల్ పరిధిలోని తొండుపల్లి లో స్థానిక నేతలతో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్. పార్టీలను పక్కనపెట్టి గ్రామస్తులతో మమేకమైన కొండా పరమేష్ గౌడ్.... హుషారుగా హోలీ వేడుకల్లో పాల్గొని అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు రాచమల్ల రమేష్ (తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు), కారింగుల శ్రీనివాస్ గౌడ్, కొమ్ముగంటి అశోక్ గౌడ్,పారేపల్లి రమేష్ గౌడ్,కారింగుల శశికాంత్ గౌడ్ తదితర నేతలు పాల్గొన్నారు.



# జరుపటి తిరుపతమ్మ భౌతిక కాయానికి ఘన నివాళులు



వనపర్తి జిల్లా, 4 మార్చి (నగర నిజం) : పానుగల్ మండలం ఆకునోని పల్లి గ్రామానికి చెందిన జరుపటి తిరుపతమ్మ అనారోగ్యంతో మంగళవారం కన్నుమూశారు. ఆమె మృతి గ్రామంలో విషాదాన్ని నింపింది. విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ మూడవత్ స్వప్న తిరుపతి నాయక్ ఆమె నివాసానికి చేరుకుని భౌతిక కాయానికి పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తిరుపతమ్మ గ్రామంలో సౌమ్య స్వభావంతో అందరితో కలిసిమెలిసి ఉండేవారని, ఆమె మరణం గ్రామానికి తీరని లోటని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భర్త కె. నరేష్, గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులు అర్పించారు.ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# దావుత్ ఖాన్ పల్లి గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన







వనపర్తి జిల్లా, 4 మార్చి (నగర నిజం) : పానుగల్ మండలం దావుత్ ఖాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. స్లాబ్ స్థాయి నిర్మాణం పూర్తయిన ఇళ్లకు సంబంధించిన బిల్లు ప్రక్రియ కోసం సహాయ ఇంజినీర్ స్థలానికి చేరుకుని ఇళ్లను పరిశీలించి చిత్రాలు సేకరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మూడవత్ స్వప్న తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఇల్లు లేని పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ప్రతి అర్హ కుటుంబానికి ఇల్లు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.ఉపసర్పంచ్ తిరుమలేశ్వరి నరేష్ మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యతతో కొనసాగాలని అధికారులను కోరారు. బిల్లు ప్రక్రియ వేగంగా పూర్తిచేసి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సభ్యులు, వార్డు సభ్యులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నగరనిజం

5 గురువారం,మార్చి,2026

# రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థ కాదు భారత భవిష్యత్తు: బొంగు రఘు గౌడ్



ఎల్బీనగర్, మార్చి 4 (నగర నిజం): రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ఒక సామాన్య సంస్థ కాదని, అది భారత దేశ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే శక్తిగా నిలిచిందని సంఘ నాయకులు "బొంగు రఘు గౌడ్" అన్నారు. 1950ల నుంచే చైనా విస్తరణ వాద ధోరణిపై సంఘం హెచ్చరికలు జారీ చేసిందని ఆయన గుర్తుచేశారు. 1950లో కమ్యూనిస్ట్ చైనా టిబెట్‌పై దాడి చేసిన తర్వాత, సంఘ ద్వితీయ సర్‌సంఘచాలక్‌గా ఉన్న ఎం.ఎస్ గోల్వాల్కర్ (గురూజీ) చైనా తదుపరి లక్ష్యం భారత్ కావచ్చని స్పష్టంగా హెచ్చరించారని తెలిపారు. 1951లో కర్ణాటకలోని శివమొగ్గ పర్యటన సందర్భంగా చైనా నుంచి ప్రత్యక్ష సైనిక ముప్పు ఉందని విలేకరులకు వెల్లడించారని పేర్కొన్నారు. అయితే అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ "హిందీ-చినీ భాయ్ భాయ్" నినాదాన్ని ముందుకు తెచ్చి, 1954లో పంచశీల ఒప్పందం ద్వారా స్నేహ సంబంధాలను బలోపేతం చేసే ప్రయత్నం చేశారని తెలిపారు. కానీ పదేపదే వచ్చిన హెచ్చరికలను పట్టించుకోకపోవడం వల్ల 1962లో చైనా యుద్ధం తప్పలేదని విమర్శించారు. 1962 అక్టోబర్ 16న చిత్తోర్‌గఢ్‌లో, అక్టోబర్ 18న ఆళ్వార్‌లో గురూజీ చేసిన హెచ్చరికల తర్వాత కేవలం రెండు రోజులకే అక్టోబర్ 20న చైనా పూర్తి స్థాయి దాడిని ప్రారంభించిందని గుర్తు చేశారు. యుద్ధం సమయంలో సంఘ స్వయం సేవకులు సైన్యానికి లాజిస్టిక్, రవాణా, రక్తదానం వంటి సేవల ద్వారా మద్దతు అందించారని చెప్పారు. యుద్ధానంతరం 1963 జనవరి 26న జరిగిన గణతంత్ర దినోత్సవ పరేడ్‌లో ఆర్ఎస్ఎస్‌కు ఆహ్వానం లభించిందని పేర్కొన్నారు. అయితే ఆ యుద్ధంలో భారత్ సుమారు 38,000 చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కోల్పోయిందని, ఇది ముందుచూపు లోపానికి చెల్లించిన మూల్యమని బొంగు రఘు గౌడ్ అభిప్రాయపడ్డారు.

# National Science Day Celebrations: Science Exhibition at Sri Chaitanya School, L.B. Nagar



L.B. Nagar, March 4 (Nagara Nijam Digtal): National Science Day is being celebrated across the country commemorating the discovery of the Raman Effect by eminent Indian scientist and Nobel Laureate C. V. Raman on February 28, 1930. On this occasion, a vibrant science exhibition was organized at the L.B. Nagar branch of Sri Chaitanya School.

Students of the school enthusiastically presented various science models designed and prepared by themselves. The exhibits covered topics from Physics, Chemistry, Biology, and Environmental Science, attracting visitors with their creativity and innovation. The students' analytical thinking and scientific temperament were clearly reflected in their projects.

Assistant Professor Dr. B. Karunakar from Rajiv Gandhi Institute of Medical Sciences, Adilabad, attended the event as the chief guest and addressed the students. He emphasized that India needs talented scientists and stated that science forms a strong foundation for national development. He encouraged students to cultivate a research-oriented mindset from an early age.

School Principal Uma stated that the institution consistently strives to encourage students in all fields and pave the way for their bright future. She expressed that science exhibitions help in building confidence among students.

Dilsukhnagar Zone AGM Venkat Reddy, Regional In-charge Ravinder Reddy, Educational Zonal Coordinator Pullarao, Co-Institutional Program Lead In-charge M. Nagaraju, Deans Venkat and Anjaiah, other program in-charges, teachers, and parents participated in the event.

Students who excelled in the exhibition were awarded first, second, and third prizes. The winners, along with the teachers and parents who supported them, were congratulated. The program concluded in an enthusiastic atmosphere.






Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,

**RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**